


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం, 18 డిసెంబర్ 2023 8 పేజీలు

## తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ

### - బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

**బెల్లంపల్లి , డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**




వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి రూరల్ తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన బెల్లంపల్లి ఏసిపి సదయ్య. ఈ వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన కేసుల వివరాలను, పోలీస్ స్టేషన్ రికార్డ్ లను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, అయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీని కోర్టులో డిపాజిట్ చేసి, క్లోజ్ అయిన కేసులలో కోర్ట్ అనుమతితో డిస్పోజల్ చేయాలని సీఐ, ఎస్ఐ లకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ సదయ్య సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్. ఫంక్షన్ వర్టీకల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు, ఎలాంటి నేరాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. స్టేషన్లో ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ తనిఖీలో బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్ కుమార్ గౌడ్, తాళ్ళగురిజాల ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**మందమర్రి టౌన్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలుగా అర్హత ఉన్న ఏ ఒక్కరికి



పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రజాక్షేత్రంలోకి వెళ్తోంది. ఈ మేరకు ప్రతి మారుమూల ప్రాంతానికి యాత్ర చేరాలని నరేంద్ర మోధి ఆకాంక్షించిన మేరకు మందమర్రి ప్రభుత్వ వైద్యాధికారులు ఆధ్వర్యంలో మందమర్రి మండలంలోని పులిమడుగు, ఆందుగులపేటలో మోదీ గ్యారెంటీ వెహికల్ యాత్ర ఆదివారం కొనసాగింది. నిర్దిష్ట కాలవ్యవధిలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులందరికీ చేరాలనే సంకల్పంతో వికసిత్ సంకల్ప్ యాత్ర మందమర్రి మండలంలో కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న ఈ కార్యక్రమం జనవరి 26వ తారీకు వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో చేరారు. ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది, ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వెళుతోంది. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో



ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులు

### -ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**ఆదిలాబాద్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బిఆరెస్ పార్టీ కార్యకర్తలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా బిఆరెస్ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ మంత్రి మాజీ ఎంపీ గోడం నగేష్, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్,అడ్డి బోజా రెడ్డి, లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్,లకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి,ఘనంగా సన్మానించారు. అనంతరం అదిలాబాద్ జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం,ఎదైతే అరు గ్యారంటీలు, ప్రజలు హామీ ఇచ్చారో అవ్వీ తుచతప్పకుండ హామీలు నెరవేర్చాలని అన్నారు.అదేవిధంగా డిసెంబర్ 9 న రైతులకు 2 లక్షల ఋణాలు మాపి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమైందని, ప్రజల తరుపున తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా ఒక్క గ్యారంటీ కూడా సక్రమంగా అమలు చేయక ముందే రెండు గ్యారెంటీలు పూర్తిచేశాము అని ప్రజలకు అడబ్దం చెప్పడం కాంగ్రెస్ పార్టీ నాయకులకే సాధ్యమని ఎద్దేవా చేశారు.వందరోజుల్లో అరు గ్యారంటీలు అమలు చేయకపోతే వంద ఒక్కటవ రోజు నుండి ప్రజల తరుపున మా ఉద్యమం ఆగదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బిఆరెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు






# సీపీఎం పార్టీ జిల్లా ప్లీనం ను జయప్రదం చేయండి

## సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 25 వ తేదీన జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ అన్నారు ఈ సమావేశానికి



ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యస్.వీరయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఇంఛార్జి బండారు.రవి కుమార్ హాజరవుతున్నారు ఈ సందర్భంగా సీపీఎం ప్లీనరీ సమావేశం కరపత్రాలను స్థానిక జిల్లా కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సీపీఎం పార్టీ అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిందని అన్నారు జిల్లాలో కుమ్రం భీమ్ జిల్లాలో ప్రాజెక్టులను మరమత్తులు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా బృందం రాష్ట నాయకత్వంతో సందర్శించింది అంతే కాకుండా జిల్లాలో కలిగ ఉన్న వైద్య పోస్టులను వైద్యేతర పోస్టులను భర్తీ చేయాలని సీపీఎం పార్టీ పోరాడింది జిల్లాలో జిల్లా స్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని పోరాడింది, జిల్లాలో పోడు భూముల సమస్యల మీద పోరాటం చేసింది, అంతే కాకుండా గిరి గ్రామాలలో రోడ్డు విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరింది. జిల్లాలో భవిషత్తు ప్రజా పోరాటాలు నిర్వహించడానికి సీపీఎం పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహిస్తుంది. ఈ ప్లీనరీ సమావేశాలకు జిల్లాలోని పార్టీ సభ్యులు హాజరు కావాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట.శ్రీనివాస్.జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల.కార్తిక్.రాజేందర్.దుర్గం.రాజ్ కుమార్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్రి గ్రామస్తులు

**తలమడుగు డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**



టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల కాలంలో మా గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని,అందుకోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మండల జడ్పిటిసి సభ్యులు గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి, పై నమ్మకంతో పార్టీలో చేరిన ఉమ్రి గ్రామస్థులకు అన్ని విధాలుగా ఆదుకొని వారికి అండగా ఉంటామన్నారు. వారి కోరిక మేరకు ఉమ్రిలో కమ్యూనిటీ హాలును మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ బొల్లారం బాబన్న, ఎంపీటీసీ లు పెందూరు మాధవ్, వెంకన్న యాదవ్, కమలాకర్,సోమన్న సర్పంచ్లు గంగారాం. ఈ సభలో 200మంది గ్రామస్థులకు పార్టీ కండ్వాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గోక గణేష్ రెడ్డి, కళ్యాణం రాజరేశ్వర్, బాబన్న, మాధవ్ గారికి గ్రామస్థులు శాలువలు కప్పి సన్మానించారు. గ్రామస్తులు కాంతారావు, కృష్ణ, రామారావుపటేల్, మాధవరావు. ప్రతాప్, గాజుల సాంబ శివ్, లక్ష్మన్న, నిట్టెడి అశోక్,రఫిక్ బాధ సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించిన చైతన్య పాఠశాల విద్యార్థులు






**భైంసా,డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

భైంసా పట్టణంలోని చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు వారి బోధనలో భాగంగా భైంసా పట్టణంలోని మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు పాఠశాల విద్యార్థులకు యంత్రాల ద్వారా నీటిని శుద్ధి చేయడం మరియు శుద్ధిచేసిన నీటిని పట్టణానికి మరియు పల్లెలకు తరలించే విధానాన్ని గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష బోధన ద్వారా అభ్యసన మెరుగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్ కార్యశాలలో పాల్గొన్న నిర్మల్ జిల్లా శిశుమందిరాల ప్రధానాచార్యులు



**నిర్మల్,17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని శిశు మందిర్ పాఠశాలల ప్రధానాచార్యులు ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీ శారదాధామం శిక్షణ కేంద్రం నందు జరిగిన నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్ కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యాశాలలో ముధోల్ ప్రధానాచార్యులు సారథి రాజు, భైంసా కిసాన్ గల్లి పాఠశాల ప్రధానాచార్యులు నామాల భోజన్న, ఫులే నగర్ పాఠశాల ప్రధానాచార్యులు బందెల దేవేందర్,నిర్మల్ బుధవార్ పేట పాఠశాల ప్రధానాచార్యులు కొండూరు నరేష్ ,ఆదర్శనగర్ పాఠశాల ప్రధానాచార్యులు పుష్పలత,ఆదిలాబాద్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ వేణుమాధవ్,నిర్మల్ జిల్లా కార్యదర్శి సోలాపూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బసూత్కర్ జగదీష్,కలబుర్గి సెంట్రల్ యూనివర్శిటీ కర్నాటక వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బట్టు సత్యనారాయణ,మణిపూర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ తిరుపతి రావు,రిటైర్డ్ ఐఏఎస్.డా. చామర్తి ఉమామహేశ్వరరావు పాల్గొని నేషనల్ కర్కులమ్ ఫ్రేమ్ వర్క్ గురించి మార్గదర్శనం చేసి అవగాహన కల్పించారు.

## సిలిండర్ పేలి మహిళ సజీవదహనం



**భైంసా,డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి ఓ మహిళ సజీవ దహనమైన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే కామోల్ గ్రామానికి చెందిన గుమ్ముల ద్రుపద బాయి (50) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ పేలింది. మంటలు చెలరేగి మహిళ సజీవ దహనమైంది.భారీ శబ్దంతో సమీప ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఏం జరిగిందోనని వచ్చి చూసే సరికి ఆ మహిళ కాలి బూడిదైంది.ఈ దుర్ఘటతో ఒక్కసారిగా కామోల్ గ్రామం శోకసముద్రమైంది.

## ముక్ర,బి గ్రామంలో వైద్య శిబిరం

**ఆదిలాబాద్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

భారత్ సంకల్ప వికాసి యాత్రలో భాగంగా ఆదివారం ఇచ్చోడ మండలంలోని ముక్ర బి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి,గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మందులను పంపిణీ చేశారు.డయాబెటిస్,ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ సాగర్‌తో పాటు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**మందమర్రి టౌన్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మందమర్రికి విచ్చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు కాంట్రాక్టు కార్మిక సంఘం తరపున సిఐటియు నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్సికేఎస్-(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందనీ అన్నారు. 2006 నుంచి కనీస వేతనాల జీవోలు అమలు కాకపోవడంతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్ లో ఐదు కనీస వేతనాలు జీవోలను విడుదల చేసినప్పటికి, కార్పొరేట్లకు నష్టం వాటిల్లుతుందని గ్రహించి జీవో గెజిట్ చేయకుండా పక్కన పెట్టిందనీ, దాని వలన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరగకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగానే వేతనాలు ఉన్నాయనీ అన్నారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు మరోవైపు విపరీతమైన పని భారంతో కార్మికులు సతమతమవుతున్నారనీ, కనీసం ఈ ప్రభుత్వం ఐన కార్మికుల వేతనాలు పెంచడంలో, ఇతర హక్కులను అమలు పరచడంలో ముందుకు వచ్చి కార్మికులకు అండగా నిలవాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు కోరారు. గత సంవత్సరం సెప్టెంబర్ లో 18 రోజులు కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తే సింగరేణి యాజమాన్యం 12 డిమాండ్లను అమలు చేస్తామని అగ్రిమెంట్ చేసి సంవత్సర కాలం దాటినప్పటికి, నేటి వరకు వాటిని అమలు పూర్తిస్థాయిలో చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనీ, ప్రభుత్వం స్పందించి అగ్రిమెంట్ లోని అంశాలను కూడా అమలు చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ను కోరామని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకుస్, నాగరాజు, అనిల్, రంజిత్, ఐలన్న, సాయి, దేవేందర్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (అమాట్) కు విశేష స్పందన



**నిర్మల్,డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**
భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి , గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని కనుగొన్న మహనీయుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ అని , భారతదేశ గణిత శాస్త్రానికి ఎనలేని కృషి చేశారని ,వారి ఆలోచన విదానం చాలా స్ఫూర్తిదాయకమైనదని పాఠశాల నిర్వాహకులు స్థానిక ఆదర్శనగర్ ,డాక్టర్స్ స్ట్రీట్‌ని పాఠశాల ,కళాశాలలో వేడుకగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (ఆమాట్) నిర్వాహణకు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.విద్యార్థుల సమక్షంలో ప్రశ్నపత్రాలను విడుదల చేసి పరిక్ష రాసే విధానాన్ని వారు వర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ చేసినటువంటి సేవలు చాలా స్ఫూర్తిదాయకమైనవి ,చిన్నతనం నాటినుండే గణిత శాస్త్రం పట్ల చాలా దృష్టి వహించేవారని అదే ఆసక్తిని క్రమక్రమేన పెంపొందించుకొని పలు శాస్త్రవేత్తలు చేపట్టినటువంటి పరిశోధనలకు ఆకర్షితులై ప్రత్యేకంగా రామానుజన్ గణిత శాస్త్రంలో వివిధ నూతన విషయాలకు భీజం వేశారని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పరీక్షను గంట పాటు నిర్వహించడం జరిగినదని తెలుపుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ ఆశయాలకు అనుగుణంగా , వారు నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటిస్తూ నూతన విషయాలను తెలుసుకోవాలని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినటువంటి విద్యార్థులకు ఈ నెల 22వ తేదీన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అట్టహాసంగా నిర్వహింపబడే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతలును ప్రదానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి ఈ పరీక్షలో సుమారు 12,600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి అపూర్వ స్పందన అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చుడానికై విశేష! శేష కృషి చేసిన న 5 విద్యార్థులకు వారు ? వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రశ్నపత్రాల రూపకల్పన మరియు పరీక్షకు కావల్సిన వనరులను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్,టీచర్స్ , తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థినికి అండగా ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్

**కన్నెపల్లి ,డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**
కన్నెపల్లి మండలం రెబ్బెన గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన కీ"శే" కంబాల మల్లేష్ కూతురు కంబాల శైలజ ఇంటర్మీడియట్లో 931 మార్కులతో రాణించి కెఎన్ఆర్ఎస్ మంచిర్యాల కాలేజ్ లో బిఎస్సీ. నర్సింగ్‌లో సీట్ సాధించింది. తను నిరుపేద కుటుంబం కావున తన చదువుల కొరకు ఆర్థిక స్తోమత లేనందున ఆమె మన ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ మంచిర్యాల వారిని సంప్రదించి పై చదువులు కొనసాగిస్తానని మీ వంతు సహాయం కావాలని చెప్పడంతో వెంటనే స్పందించిన మన ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్,మంచిర్యాల వారు ముందుకు వచ్చి తమ సంస్థ తరుపున చిరు సహాయంగా 10,000/- (పది వేల) రూపాయలు చెక్కు ద్వార అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ యొక్క అధ్యక్షుడు లక్ష్మణ్ రావ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం మునుపు ఎన్నో కార్యక్రమాలు చేసాము, ఇంకా దాతలు ఎవరు అయిన ముందుకు వచ్చి ఆ విద్యార్థినిని ప్రోత్సహించాలని మా సంస్థ ద్వార కోరుతున్నాము. చేసే సహాయం చిన్నదే కావచ్చు కాని మంచి చేయాలన్న సంకల్పం చాల గొప్పది అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు భూమేష్, ఉపాధ్యక్షుడు కుమార్ ట్రస్ట్ సభ్యులు, సంపత్, సరేశ్, శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరికలు

**దండేపల్లి,డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**
దండేపల్లి మండలం మ్యాదరపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దంక లక్ష్మణ్, మామిడిపెల్లి గ్రామ ఉపసర్పంచ్ నల్లెల్ల మహేష్, వార్డు మెంబరు అక్కల మల్లేశ్వరి రామలింగు, నెల్కి వెంకటపూర్ పిఏసిఎస్ డైరెక్టర్ పత్తిపాక సంతోష్, మేదర్ పేట బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు పిట్టెల సాయి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు , నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయిల్ శంకర్, ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గోపతి రాజయ్య, ఎంపీటీసీ బత్తుల శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎంబడి సురేందర్, అక్కల సుజిత్ వర్మ, మామిడిపల్లి బూత్ అధ్యక్షులు దనిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## అనిల్ జాదవ్ గెలుపుకు మొక్కుకున్న
# మొక్కులు తీర్చుకున్న అభిమానులు



**నేరడిగొండ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా అనిల్ జాదవ్ గెలిస్తే పొరదేవి కి మొక్కులు మొక్కుకున్న మండలంలోని బుగారం బి గ్రామ యువజన సంఘం సభ్యులు,అనిల్ జాదవ్ గెలుపొందిన సందర్భంగా ఆదివారం పొరఘడ్ జగదాంబ దేవి,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకొని మొక్కిన మొక్కును తీర్చుకున్నారు. అదేవిదంగా బోథ్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరగాలని జగదాంబ దేవీ, సేవాలాల్ మహారాజ్,తపస్వి బాపు రామారావ్ మహారాజ్‌ను వేడుకోన్నట్లు తెలిపారు.

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య చికిత్స శిబిరము

**శ్రీరాంపూర్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

నేడు నస్పూర్ పట్టణ పరిధిలోని నస్పూర్ కాలనీ సింగరేణి సేవా భవన్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 6.00గంటల వరకు డాక్టర్ శ్రీ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ఏరియా డివై జి ఎం పర్సనల్ అరవింద రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు, బిపి, షుగర్ వంటి వ్యాధులు కీళ్లనొప్పులు నడుము నొప్పులు వంటి వాటికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

## గోలేటి గ్రూప్ ఆఫ్ మైన్స్‌లో ప్రచారం నిర్వహించిన టి. మణీ రామ్ సింగ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

గోలేటి గ్రూప్ ఆఫ్ మైన్స్ లో టిఎన్టిసి ఆధ్వర్యంలో సి హెచ్ పి



స్టోర్స్ ఆటో గ్యారేజ్ వర్క్ షాప్ జిఎమ్ ఆఫీస్ లో సింగరేణి కాలేజీ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి మోటార్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ సమావేశంలో టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టీ మణి రామ్ సింగ్ గోలేటి గ్రూప్ ఆఫ్ మైండ్స్ ఇంచార్జ్ గుర్రం గంగయ్య బొంతం యాదగిరి దాసరి బాలయ్య బొల్లు మల్లయ్య ఎండి హసన్ ఎండి సుభాన్ డి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**సోన్,డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం బొప్పారంలో 3 రోజులుగా నిర్వహిస్తున్న మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. రూ. 10 లక్షలతో ఆలయం నిర్మించగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగాయి. ఉదయం స్థానిక హనుమాన్ మందిరం వద్ద నుంచి బోనాల జాతర నిర్వహించారు. మహిళలు పెద్ద మొత్తంలో తరలివచ్చి స్వామివారికి బోనాలు సమర్పించారు. విడిసి సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేలు అందజేశారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..ఎంఎల్ఏ ఎడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఏ వెడుమ బొజ్జు పటేల్ ఉన్నారు. టైగర్ జోన్ పరిధిలో చాలావరకు సమస్యలు ఉన్నాయని, వాటి గురించి డిఎఫ్ఓ తో మాట్లాడటం జరిగింది అన్నారు. ఖానాపూర్ మండల కేంద్రంలో రోడ్డుపని ఎందుకు ఆగిందో కారణాలు తెలుసుకొని, అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, రోడ్డు పనులు ముందుకు సాగేటట్లు చూస్తానని అన్నారు. సదర్ మార్ట్ కెనాల్, లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్,కడెం ప్రాజెక్టు అంశాల మీద ప్రపోజల్ తయారు చేయమని



ఇరిగేషన్ డిఈ కి చెప్పడం జరిగిందన్నారు. ప్రపోజల్స్ వచ్చిన తర్వాత, వాటికి సంబంధించిన నివేదికలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.6 గ్యారంటీలలో రెండు అమలు చేసినమని, మిగతావి దశలవారీగా వంద రోజులలో అమలు చేస్తామని అన్నారు. మొట్టమొదటి సంతకం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ ల మీదనే పెట్టినారు అని గుర్తు చేశారు. సమస్యల మీద ఉద్యమం చేసినప్పుడే ప్రభుత్వానికి సమస్యలు తెలుస్తాయని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి ధర్నా చౌక్ ను తిరిగి ప్రారంభించినరని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, గతంలో కేసీఆర్ ఆ హక్కును హరించడం జరిగిందని అన్నారు. నాలుగైదు రోజులలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభించబోతున్నట్లు తెలిపినారు. 24 గంటల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ఈ ప్రాంతం అభివృద్ధి చేసే విషయంలో కట్టుబడి ఉన్నానని, డిగ్రీ కళాశాల, రెవిన్యూ డివిజన్ హామీలు నెరవేర్చితానని అన్నారు. అధికారులు, అనాధి కారంలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యల పరిష్కారం కు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొనకేని దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు కడార్ల గంగ నర్సయ్య,దాత్రిక గంగాధర్, రాజేందర్,జహీర్, శేషాద్రి,జంగిలి శంకర్,కంఠం రవి,డిఎఫ్ఓ,ఎఫ్ ఆర్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి కల్యాణోత్సంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా అనుకుంట గ్రామంలో గల పురాతన పద్మావతి అలివేలు మంగమ్మ సమేత వెంకటేశ్వర స్వామీ ఆలయంలో జరుగుతున్నా స్వామివారి కల్యాణోత్సం,కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్‌శంకర్,ఈప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.పాయల్ శంకర్‌ను ఆలయకమిటీ పూర్ణ కుంభంతో మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి నాకు అవినాభావ సంభందం ఉందని సూచించారు, అనుకుంట జాతర ప్రారంభమైయ్యింది అంటే మా ఊరి నుండి ఎడ్ల బండ్లలో గ్రామస్థులందరం వచ్చేవాళ్లమని గుర్తు చేసుకున్నారు.ఈ ఎన్నికల్లో నా గెలుపుకు అనుకుంట - బంగారి గూడ గ్రామస్థుల పూర్తి సహకారం అందిందని అన్నారు. ఆలయ అభివృద్ధి ఇప్పటివరకు గ్రామస్తుల సహకారంతో జరిగిందని సూచించారు.మరింత అభివృద్ధి కొరకు వసతుల కల్పన కొరకు ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.నాగెలుపులో భాగమైన ప్రజలకు ఋణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. బీజేపి జిల్లా నాయకులూ పట్టాన నాయకులూ కౌన్సిలర్ శ్రీనివాస్ ముఖ్యర శ్రీనివాస్ . జోగు రవి.దేవేందర్ కృష్ణ. గంగాధర్. బుచ్చన్న లక్ష్మి శ్రీనివాస్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఇంఛార్జి సునీల్ బన్సల్ను కలిసిన ఎమ్మెల్యే

**నిర్మల్ ( డిసెంబర్ 17) సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఇంఛార్జి సునీల్ బన్సల్ ను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలపై సమీక్షతో పాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సన్నాహక సమావేశం నిర్వహించారు.

**బిజెపి రాష్ట్ర ఇంఛార్జి సునీల్ బన్సల్ ను సత్కరిస్తున్న దృశ్యం**



సూర్య

సోమవారం, 18 డిసెంబర్ 2023

# ఆదిలాబాద్ జిల్లా ప్రజా సమస్యపై నిరంతరం పోరాడుతాం

## సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్




**ఆదిలాబాద్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా ప్రజా సమస్యపై నిరంతరం పోరాడుడే అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్,అన్నారు ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, అదిలాబాద్ జిల్లా అభ్యిద్ధికి ప్రభుత్వం ప్రతిపక్షం సహకరించాలని ఆయన కోరారు అదిలాబాద్ జిల్లా అభ్యిద్ధికి అమడ దూరంలో ఉందని అన్నారు. అదిలాబాద్ జిల్లా ఆదివాసీల జిల్లాగా గుర్తింపు ఉంది కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎటువంటి మార్పు రాలేదన్నారు. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రగా గిరిజన యూనవర్సిటీ అవసరం ఉందని అన్నారు.అలాగే పత్తి పంట ముఖ్యంగా ఇ జిల్లాలో ఎక్కువగా పండిస్తారు కావున జిల్లా కేంద్రంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు అనుకూలంగా ఉంది సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ ని పునా ప్రారంభం అవసరం ఉందని అన్నారు. అలాగే ఆదిలాబాద్ యువత ఉద్యోగాలు రాక పనులులేక ఇబ్బందులు పడుతున్నారని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ఉద్యోగులు కల్పించి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త ఇండస్ట్రీలు వెంటనే ఏర్పాటు చేసి ఆదిలాబాద్ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదిలాబాద్ నియోజికవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కూడా అసెంబ్లీలో ఇక్కడి సమస్యలపై మాట్లాడాలని కోరుతున్నమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, చిలుక దేవిదాస్, మెస్రం భాస్కర్,సిపిఐ పట్టణ కార్యదర్శి అరుణ్ కుమార్,సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,పెద్ధి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**భైంసా,17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగి గుమ్మల ద్రుపద బాయి(50) అనే మహిళ సజీవ దహనమైంది.విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలి మహిళ చనిపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా ఈ ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందే విధంగా చూస్తానని హామీని ఇచ్చారు.




## బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సాల్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**ముధోల్ ,17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆదివారం బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటుగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు,నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,రాథోర్ రమేష్,జాదవ్ రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు



**ఆదిలాబాద్ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్ ,**

ఇచ్చోడ మండల కేంద్రంలోని విఠలేశ్వర్ మందిర్ ఆలయంలో ఆదివారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువ పూలమాలతో సన్మానించారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### -జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగేల నాగేశ్వరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా.కృషి చేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగేలా నాగేశ్వరరావు అన్నారు, ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని బెనిఫిట్స్ ని సక్రమంగా అందేలా చూస్తానన్నారు, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, అనంతరం ఇటీవల పదవి విరమణ చెందిన ఉద్యోగస్తులను శాలువా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కరుణాకర్ గౌడ్, సుభాష్, శంకర్, వెంకన్న, అచ్యుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న లోకేశ్వరం పోలీసులు

**లోకేశ్వరం,17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలో అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలించడానికి సిద్ధంగా ఉన్న 6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఆదివారం రోజున లోకేశ్వర మండల పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా లోకేశ్వరం మండల ఎస్సై.సాయికుమార్ మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో లోకేశ్వరం మండలం పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# దేగాంలో ట్రాక్టర్ బోల్తా పడి యువకుని దుర్మరణం

**భైంసా,17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ఆదివారం ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేగాం గ్రామానికి చెందిన యోగేష్(17) అనే యువకుడు తన పంటచేనులో ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతుండగా ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని చెరువుకట్టపై ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందాడని వారు తెలిపారు.అనంతరం కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# ఘనంగా ముగిసిన మల్లన్న దేవుని ప్రతిష్ఠాపన ఉత్సవాలు





**సోన్, డిసెంబర్17,సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని బొప్పారం గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. పది లక్షల రూపాయలతో నిర్మించిన ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక హనుమాన్ మందిరం వద్ద నుండి భక్తులు బోనాల జాతర నిర్వహించారు. మహిళలు పెద్ద మొత్తంలో తరలివచ్చి స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం 50 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

### - శరణుఘోషతో పులకించిన గోదావరి తీరం



**సోన్, డిసెంబర్17,సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని కద్తాల్ గ్రామ శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం నిర్వహించిన ఆరట్టు ఉత్సవం కన్నులపండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, విశేష అలంకరణ చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అయ్యప్ప భక్తుల సంకీర్తనలు, నృత్యాల మధ్య సోన్ గ్రామ సమీపంలోని గోదావరి నది తీరానికి పాదయాత్రగా పల్లకి సేవను తీసుకెళ్లారు. నదిలో స్వామివారికి వివిధ రకాల పువ్వులు, నదీజలం, పంచామృతంతో అభిషేకం చేసి ప్రత్యేక హారతినిచ్చారు. భక్తుల అయ్యప్పనామ శరణుఘోషతో గోదావరి తీరమంతా మార్మోగింది. అనంతరం ఆలయానికి చేరుకుని ఉంజల్ సేవ నిర్వహించారు. కౌట (బి) గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి గురుస్వామి శిష్య బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ గురుస్వామి నర్సారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఉత్సవంలో జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నయనానందంగా అలంకార ప్రియుడి అభిషేకం



ఆరట్టు ఉత్సవం సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి నిర్వహించిన వివిధ రకాల అభిషేకాలు భక్తులను నయనానందం కలిగించాయి. పవిత్ర గోదావరి జలం, వివిధ రకాల పుష్పాలు, పాలు, కొబ్బరి నీళ్లు, తేనె, చక్కెర, విభూతి, గంధంతో జరిగిన అభిషేకాలు, అయ్యప్పనామ సంకీర్తనలు, విశేషపూజల నడుమ భక్తులంతా తన్మయత్వం పొందారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన 'ఆదర్శ' విద్యార్థులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు ఎనిమిదో తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ చెస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ( ఎస్‌జీఎఫ్ ) ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని తిలక్




స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జోనల్ స్థాయి చెస్ పోటీల్లో అండర్ 14 విభాగంలో ఎస్.మీనాక్షి జోనల్ స్థాయి ద్వితీయ స్థానం రాగా, దుర్గం దివ్య జోనల్ స్థాయి తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. గత వారం నిర్వహించిన అండర్ 19 చెస్ పోటీల్లో ఇంటర్ విద్యార్థులు దుర్గం విద్య, పి.స్ఫూర్తి ఎంపికయ్యారు. చెస్ పోటీల్లో పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ సాంబశివరావు, పీడి బి.తిరుపతి, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్ అభినందించారు.

## ఈ నెల 19న లోకేశ్వరం మండలం సర్వసభ్య సమావేశం

**లోకేశ్వరం,డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**
లోకేశ్వరం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 19న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు మండల ఎంపిడిఓ సాల్మన్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల సర్వసభ్య సమావేశానికి మండల ఎంపిపి లలిత భోజన్న అధ్యక్షత వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.




### ఠాగూర్ స్టేడియంలో రామక్రిష్ణపూర్

## ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణ పూర్ పట్టణంలో ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను ఆర్కే ఓసి మేనేజర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు, ఇందులో రామకృష్ణాపూర్ పట్టణం



లో టీమ్ లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ కి స్మారక దాసరి వెంకట్ కుటుంబ సభ్యులు జ్ఞాపకర్థం ప్రైజ్ షీల్డ్ లను ఇవ్వగా అశోక్ 11 టీమ్ విజేతలు గా నిలవగా ప్రేమ్ 11 టీమ్ రన్నర్స్ గా నిలిచారు. బహుమతి ప్రదానోత్సవం విన్నర్స్ కి బీఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ లడ్డు రాకేష్ ఇవ్వగా రన్నర్స్ కి బీఆర్ఎస్ కౌన్సిలర్ మూర్తి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి సహకరించిన టీమ్స్ కి, క్రీడాకారులకు ఆర్గనైజర్స్ తాడబోయిన రాజేష్, దబ్బెటి సంతోష్ లు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**బెల్లంపల్లి డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**
బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు త్వరలోతాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలోఅరుణ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ 'దాసరి యశ్వంత్ ' పూర్తి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు బెల్లంపల్లిలో నిర్వహించబడుతుంది. ఈ క్యాంప్ యొక్క పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తామని ఈ అవకాశాన్నిబెల్లంపల్లి పట్టణం లోని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపకులు మహమ్మద్ ఉస్మాన్ పాషా కోరారు.



## వైభవంగా సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవం

**సోన్, డిసెంబర్17,సూర్య మేజర్ న్యూస్:**
మండలం లోని గంజాల్ గ్రామంలో గల శ్రీశ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించిన అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య నవీన్, ఉపసర్పంచ్ గంగయ్య, బిజెపి నాయకులు మార గంగారెడ్డి, మేకల అశోక్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫక్రుద్దీన్, మాజీ ఉపసర్పంచ్‌లు ముత్తన్న, లింగయ్య, నాయకులు నాగరాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల పట్ల ఫారెస్టు అధికారుల చులకనాభావం తొలగాలి

* మానవత్వాన్ని మరిచి మహిళలపై దాడి చేయడం సిగ్గుచేటు
* కార్యాలయంలో బంధించి కొట్టే హక్కు ఫారెస్టు అధికారులకు ఎవరిచ్చారు
* భాదితులు లక్ష్మణ్, ఎల్లక్కలకు న్యాయం జరిగేంత వరకూ ఆందోళన చేస్తాం
* ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం



**చెన్నూరు రూరల్,డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

ఎరుకల కులస్తులైన ఎల్లక్క, లక్ష్మణ్ లపై చెన్నూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి బాలకృష్ణ చేసిన దాడిని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం చెన్నూరు పట్టణంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఎన్నో ఏళ్లుగా ఆదివాసీలను ఫారెస్టు అధికారులు చులకనా భావంతో చూస్తూ, వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ, అక్రమ కేసులు సైతం మోపుతూ, ఆదివాసీల పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నారని, వారి నుండి ఆదివాసీలకు విముక్తి లభించాలంటే ముందుగా ఆదివాసీల పట్ల చులకనా భావం ఫారెస్టు అధికారుల్లో పోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ పై నమోదు చేయబడిన ఓ కేసులో లక్ష్మణ్ యొక్క ద్విచక్ర వాహనం ఫారెస్టు కార్యాలయంలోనే సీజ్ చేయబడగా, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ 25 వేల లంచం తీసుకొని కూడా లక్ష్మణ్ ద్విచక్ర వాహనాన్ని ఇవ్వకుండా ఇబ్బంది పెట్టగా, తన వాహనాన్ని గురించి నిలదీసిన లక్ష్మణ్ ను, అతని తల్లి ఎల్లక్కను ఉద్దేశ్యపూర్వకంగా ఫారెస్టు కార్యాలయానికి తీసుకెళ్లి, ఇరువురిని ఇష్టానుసరంగా కొరడాతో కొట్టడమే కాకుండా సొమ్మసిల్లి పడిపోయిన లక్ష్మణ్ కోసం వచ్చిన అంబులెన్సును కూడా వెనక్కి పంపించడం దారుణమని, అయినా గిరిజనులపై దాడి చేసే అధికారం ఫారెస్టు అధికారులకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎల్లక్క, లక్ష్మణ్ లను కొట్టినందుకు గానూ ఫారెస్టు అధికారులపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికీ పోలీసులు వారి పిర్యాదును స్వీకరించకపోవడం సరైంది కాదని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం పోలీసుల కనీస భాద్యతని, ఒక్కో వర్గానికి ఒక్కోలా పోలీసులు మసులుకోవడం చాలా బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫారెస్టు సెక్షన్ అధికారి అయిన బాలకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయనను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని పున్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాళ్ల ఎల్లయ్య, భాదితులు లక్ష్మణ్, ఎల్లక్క పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రాగి జావలో పడి విద్యార్థినీ మృతి

**మామడ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

పాఠశాలకు వెళ్లి ఆడుకుంటూ రాగి జావ లో పడి మృతి చెందిన ఘటన మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో జరిగింది గ్రామ ఉప సర్పంచ్ కొండ్రా శిరీష అశోక్ దంపతుల కుమార్తె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న కొండ్ర ప్రజ్ఞ శనివారం పాఠశాలకు వెళ్లి ఆడుకుంటుండగ రాగి జావ లో పడింది గమనించిన ఉపాధ్యాయులు వెంటనే విద్యార్థినీ నీ నిజామాబాద్ లోని ప్రవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది దీంతో కుటుంబసభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## నిర్లక్ష్య వైఖరికి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలి సస్పెన్షన్

**మామడ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్,**

పాఠశాలలో రాగి జవాలో పడి మృతి చెందిన ఘటనకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణమని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మామడ మండలంలోని కోరటికల్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలి నిర్లక్ష్య వైఖరికి, ఆమెను సస్పెన్షన్ చేస్తూ, మిగతా ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులను ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి ,ఒక ప్రకటనలో తెలిపారు. కోరటికల్ ప్రాథమిక పాఠశాలలో నిన్న తేది 16.12.2023 న రాగి జావాను విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజ్ఞ అనే 1వ తరగతి విద్యార్థిని, అకస్మాత్తుగా రాగిజావ ఉన్న గంజులో పడడం జరిగింది. పాపకు తీవ్ర గాయాలు కాగా ఉపాధ్యాయులు వెంటనే ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్,ఆదేశాల మేరకు, పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరికి, ఆరోజు ఇన్చార్జిగా ఉన్న ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేస్తూ, మిగతా ముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులను జారీ చేసి, వారిని జారీ చేసిన ఒకరోజులో తమ వివరణను సమర్పించాల్సిందిగా జిల్లా విద్యా శాఖాధికారి ఆదేశించారు. తీవ్ర గాయాలతో నిజామాబాదు లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ , పాప ఈ రోజు 17.12.2023 న ఉదయం మరణించడం జరిగింది. ఈ సంఘటనలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి,పాప తల్లిదండ్రులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం,దుప్పట్ల పంపిణీ

**బెల్లంపల్లి డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ చౌరస్తా లో ఉదయం భవన నిర్మాణ కార్మికులకు కూలీలకు అల్పాహారం పంపిణీ చేసారు.అనంతరం పట్టణంలోని సుమారు వంద మంది నిరుపేదలకు తిలక్ గ్రౌండ్ మైదానంలోఅల్పాహారం, దుప్పట్లు,హాస్టల్ రాందేవ్ గిరిజన ఆదివాసి హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసినట్లు తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజన్న రంగ రామన్న. కంటెవాడ నాగేష్ కుమార్. గెల్లీ జయరాం యాదవ్. రామ్మోహన్ రావు. వెంకటస్వామి. గంట శ్రీనివాస్, లింగాల రాజేష్,.కందుల సత్తయ్య, కీర్తి మల్లేష్,రమేష్, రమేష్ కిరాణా షాప్, కందుల శ్రీనివాస్, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాల పురస్కారాన్ని అందుకున్న కవివెంకట్



**నిర్మల్ ( డిసెంబర్ 17) సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకేంద్రానికి చెందిన పద్య కవి బి. వెంకట్ ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాల పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, స్థానిక డీఎస్పీ బాలకృష్ణ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాల పురస్కారం అందుకున్నారు.

## ఘనంగా సుందర చైతన్యానంద స్వామి జన్మదిన వేడుకలు



**నిర్మల్,డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ గాంధీచౌక్లోని శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఆదివారం సుందర చైతన్యానంద స్వామి 76వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు గీతాలాపనలు చేయడంతో పాటు చిన్నారులు హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలు వినిపించారు. అలాగే భక్తులకు అన్నదానం చేశారు. ఇందులో గంప శ్రీనివాస్, పొలిశెట్టి కిషన్, సత్యనారాయణ, రాజేందర్ ఉన్నారు.

## గంగోత్రి టు రామేశ్వరం వెళ్తున్న భక్తులకు సన్మానం అన్నదానం, పండ్లు పంపిణీ చేసిన ఏమాజీ

**బెల్లంపల్లి డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

పవిత్ర పుణ్య క్షేత్రం అయిన గంగోత్రి నుండి రామేశ్వరం వరకు పాదయాత్ర చేస్తున్న భక్తులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సన్మానం చేశారు. వారికి అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివ నారాయణ్, ప్రేమ్ నారాయణ్ , రామ్ సింగ్, భూపెన్ సింగ్ గత అక్టోబర్ 15 వ తేదీన గంగోత్రి లో పవిత్ర జలాలను పూజించి రామేశ్వరం లోని ఆలయంలో గంగా జలాలను కలుపనున్నట్లు వారు తెలిపారు. పాదయాత్ర చేస్తున్న మహంకాళి అమ్మవారి భక్తులు బెల్లంపల్లి కి చేరుకున్నారు. 63 రోజుల నుండి పాదయాత్ర చేస్తున్న భక్తులను బిజెపి నాయకులు సన్మానించారు. వారికి భోజన సదుపాయం, వసతి కల్పించారు. బోయపల్లిలో బిజెపి నాయకులు నాగభూషణం ఇంట్లో వారికి వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మోహన్, శ్రావణ్ కుమార్, దూది ప్రకాష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి అభివృద్ధి పనులు చేపడతా..ఎమ్మెల్యే గడ్డం వినోద్

## -ఎమ్మెల్యే ను మర్యాదగా పూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

**బెల్లంపల్లి ,డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాదులోని హైదరగూడలోడిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసిన టిపిసిసి ఎస్సి సెల్ విజయ్ కుమార్, శాసనసభ పక్ష నేత గడ్డం ప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయ్ కుమార్ హైదరాబాదులోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగాకలిసిన టి పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయకుమార్,ఈసందర్భంగా నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలును వివరించి అభివృద్ధిపై చర్చించినట్లు విజయ్ తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి లో నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు భరోసా ఇస్తూ, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చెప్పడతానని, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయకుమార్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నూరి వెంకటేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు దుర్గం మహేందర్, యూత్ నాయకులు వంశీ తదితరులు ఉన్నారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు.





## సింగరేణిలో ఎన్నికలు సజావుగా జరిగేనా...?

### -సమీస్తున్న గడువు

### -ఉత్సాహంలో ఐఎన్‌టియుసీ శ్రేణులు

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్17,సూర్య మేజర్ న్యూస్**

శాసన సభ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన ఎన్నికలను డిసెంబర్ 27న నిర్వహించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే.శాసన సభ ఎన్నికలు జరుగడంతో పాటు ఫలితాలు ప్రకటించి ప్రభుత్వాన్ని సైతం ఏర్పాటే చేయడం జరిగింది.అనుకున్న గడువులో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టియుసి ఊపు మీద ప్రచారాలను గనులపై చేయడమే కాకుండా కార్మికులను తమ వైపు తిరిగేలా పావులను కదుపుతున్నారు.కారణం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది,అంతే కాకుండా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచుకున్నారనే ధీమాతో ఈ సారి సింగరేణిలో జరిగే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో సైతం పట్టు సాధించడానికి ప్రయత్నాలను చేస్సున్నది.శాసన సభ ఎన్నికలలో పొత్తు పెట్టుకున్న ఎర్ర జెండా పార్టీ యూనియన్ నాయకులు మాత్రం కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలలో ఒంటరిగానే పోటీ చేయాలని చూస్తున్నది.భారస అనుబంధ సంఘం ఈ సారి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో మునుపటి దూకుడును చూపలేకపోతున్నది,కారణం తెలంగాణలో ఓటమి పాలు కావడంతో ఒకింత నిరాశకు లోనైట్లు నాయకులు తీరు.ఏది ఏమైనప్పటికి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని పలు మార్లు జాతీయ సంఘాలు రిజీనల్ లేబర్ అధికారికి లేఖలను సైతం వ్రాయడంతో పాటు కోర్టును సైతం ఆశ్రయించారు.ఎట్టకేలకు ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని యాజమాన్యాన్ని ఆదేశించడంతో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పటికి తెలంగాణలో శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 27కు వాయిదా వేశారు.దీంతో కార్మికులతో పాటు యూనియన్ నాయకులలో శాసన సభ ఫలితాల అనంతరం కార్మిక క్షేత్రంలో ఎన్నికల వేడి రాజకున్నది.



## వివేక్ ను సన్మానించిన ఉస్మానియ కాలేజీ బృందం




**మందమర్రి టౌన్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు ఎమ్మెల్యే డా. జి.వివేక్ వెంకటస్వామిని ఘనంగా సన్మానించి అభినందించిన ఉస్మానియ మెడికల్ కాలేజీ బృందం. ఆదివారం ఉస్మానియా మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యేలు గా గెలుపొందిన శుభ సందర్భంగా ఉస్మానియ మెడికల్ కాలేజీ యాజమాన్యం తరుపున గెలిచిన ఎమ్మెల్యేలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## అనిల్ జాదవ్ గెలుపుకు మొక్కుకున్న మొక్కులు తీర్చుకున్న అభిమానులు

**నేరడిగొండ డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా అనిల్ జాదవ్ గెలిస్తే పొరదేవి కి మొక్కులు మొక్కుకున్న మండలంలోని బుగారం బి గ్రామ యువజన సంఘం సభ్యులు,అనిల్ జాదవ్ గెలుపొందిన సందర్భంగా ఆదివారం పౌరఘడ్ జగదాంబ దేవి,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకొని మొక్కిన మొక్కును తీర్చుకున్నారు. అదేవిదంగా బోథ్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరగాలని జగదాంబ దేవీ, సేవాలాల్ మహారాజ్,తపస్వి బాపు రామారావ్ మహారాజ్‌ను వేడుకోన్నట్లు తెలిపారు.



## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**



ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి అభివృద్ధిపై నియోజకవర్గంలోని యువతకు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వనరులు కల్పించాలని వారిని త్వరగా స్పందించిన వారుబెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారి పేర్కొన్నారు.

## సునీల్ బన్సల్ తో సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్,డిసెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదివారం ఉమ్మడి జిల్లా అసెంబ్లీ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సునీల్ బన్సల్ అధ్యక్షతన నిర్మల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల సమీక్ష,జిల్లాలో గెలుపోటముల పై చర్చ జరిగాయి రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సోయం బాపురవ్, ఎమ్మెల్యే రామారావు పటేల్, పాల్వాయి హరీష్ బాబు,రాథోడ్ రమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాక్ వాటర్ సమస్యను పరిష్కరించండి

### -మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి టౌన్, డిసెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**



కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలో ఏర్పడుతున్న పంట నష్టం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ఆదివారం సెక్రటేరియట్ లోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మంత్రి వెంటనే స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.